10 YEAR ANNIVERSARY 2014 - 2024
# పెన్ పవర్
తెలంగాణ రౌండప్
శనివారం | 11 జనవరి 2025 | పేజీలు 8




# కార్యాలయం సమీపంలోనే..!
# కబ్జాలు..!

## మండల రెవెన్యూ కార్యాలయానికి కూతవేటు దూరంలోనే ఈ తతంగం..



సర్వే నెంబర్ 120/11 లో ఆరు నెలల క్రితం ప్రభుత్వ హెచ్చరిక బోర్డు.. ఫైల్ ఫోటో..



-2లో

- దుండిగల్ మండలం దొమ్మర పోచంపల్లి సర్వే నెంబర్ 120 బై 11 ట్రైబల్ వెల్ఫేర్ స్థలానికి గురి..
- ప్రభుత్వ భూములకు పరిరక్షణేది..? రక్షకులే భక్షకులుగా మారుతున్నారా..?
- ఓ రెవెన్యూ అధికారి కమిట్‌మెంట్‌తోనే కబ్జాదారుల బరితెగింపు అంటూ ఆరోపణలు..
- రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యమా..? చేతివాటమా..? కాపాడలేని అధికారుల సేవలు అవసరమా..?
- కోట్లు విలువచేసే ప్రభుత్వ భూముల కబ్జాలో.. లక్షలు చేతులు మారుతున్నట్లు సమాచారం..
- ట్రెండ్ మార్చిన కబ్జాదారులు.. ప్రభుత్వ స్థలాల ఆక్రమణకై కంటైనర్ల ఏర్పాటు..
- వక్రమార్గంలో ట్రైబల్ వెల్ఫేర్ సంస్థకు కేటాయించిన స్థలం కబ్జాకు స్కెచ్‌లో అధికారుల భాగస్వామ్యం..?
- సంబంధిత కబ్జాలను శుక్రవారం ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు, రెవెన్యూ కలిసి సందర్శించారు..
- సర్వే నెంబర్ 120/11లో గతంలో ప్రభుత్వ హెచ్చరిక బోర్డు కూడా పెట్టారు..



ప్రభుత్వ భూముల ఆక్రమణలో కబ్జాదారులు "గజిబిజి చేస్తూ.. గారడి చేస్తుండ్రు" భూ కబ్జాల కోసమే అన్నట్టు కొన్ని కుటుంబాలు తిమ్మినిమమ్మి చేసి సర్వే నెంబర్ 120 ప్రభుత్వ భూమిలో చక్రం తిప్పుతున్నట్లు సమాచారం.. ఇదంతా కబ్జాదారుల తెలివితేటలు అనుకుంటే పొరపాటే..! ధనార్జనే ధ్యేయంగా కొందరు రెవెన్యూ అధికారుల కక్కుర్తికి, చేతివాటానికి నిదర్శనం.. ఇదో ల్యాండ్ మాఫియా బృందంగా పరిగణించవచ్చు.. పట్టా భూమిని కొద్దిగా కొనుగోలు చేసి.. పక్కనే ఉన్న ప్రభుత్వ భూములు కాజేయడం కబ్జాదారులకు కొత్తేమికాదు..!బహిరంగంగా సహకరించడం రెవెన్యూ అధికారులకి తెలియని విద్యేమికాదు..!కాకపోతే ఏదో సామెత చెప్పినట్లు..! చుట్టూ శాఖాహారులే మధ్యలో ఉన్న కోళ్ళు మాయమవుతున్న చందంగా తయారైంది.. ప్రశ్నించిన వారికి బదులిచ్చే సమాధానం ఒకటి ఉంటే చాలు.! అధికారులకి అక్రమార్కులకు పంటపండినట్లే..! అదేనండి "నాట్‌టు ఎంటర్ ఫేర్"లాంటి కోర్టు ఆర్డర్‌లు తెచ్చుకునే సత్తాకలిగిన కబ్జాదారులకి కట్టబెట్టేందుకు దుండిగల్ రెవెన్యూ అధికారులు అధిక ప్రాధాన్యత ఇస్తారు..! అందుకు సాక్ష్యాలు తహశీల్దార్ కార్యాలయం చుట్టూ కబ్జాలే అన్న శీర్షికతో "పెన్ పవర్" దినపత్రికలో గతంలోనే పలుమార్లు వార్తా కథనాలు వచ్చాయి.. ఈ వ్యవహారంలో కౌంటర్ దాఖలు చేయకుండా రెవెన్యూ యంత్రాంగం మూ ర్ఖ ంగా వ్యవహరించిన సంఘటనలు లేకపోలేదు.. ఇప్పుడు సర్వే నెంబర్ 120/11 లోనూ అదే తంతు కొనసాగుతుంది.. మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జనవరి 10:

# రైతు భరోసాపై కలెక్టర్లకు సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు



- జనవరి 26 నుంచి రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలు చేయాలన్న సీఎం
- పథకాల అమలుపై గ్రామాలు, మున్సిపాలిటీల్లో సభలు నిర్వహించాలని సూచన
- 26 తర్వాత అన్ని జిల్లాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తానని వెల్లడి

-2లో


# కేటీఆర్‌పై మరో కేసు నమోదు..

హైదరాబాద్ పెన్ పవర్: హైదరాబాద్ బంజారాహిల్స్ పీఎస్ లో కేటీఆర్ పై కేసు నమోదయ్యింది. అనుమతి లేకుండా ఏసీబీ ఆఫీస్ నుంచి బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించినందుకు 221,292,126(2),r/w 3(5) BNS సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు పోలీసులు. కేటీఆర్ తో పాటు మరో ఐదుగురు బాల్కన్ సుమన్ ,మన్నె గోవర్ధన్ ,జయసింహా , క్రిశాంక్, గెల్లు శ్రీనివాస్ పై కేసు నమోదు చేశారు.

-2లో



# కార్యాలయం సమీపంలోనే..! కబ్జాలు..!



PROCEEDINGS OF THE DISTRICT COLLECTOR, RANGA REDDY DISTRICT
PRESENT:: SRI M.RAGHUNANDAN RAO, I.A.S.,

Procgs. No.LC3/2185/2016 — Dated: 08-07-2016

Sub: Transfer of Government Lands – Ranga Reddy District – Quthbullapur Mandal – Dommara Pochampally Village – Sy.No.120/11/2 extent Ac.0-20gts (2420 Sq yards) – Alienation of Govt. land in favour of ST Working Men Hostel – Requisition filed in terms of G.O MS No.571 – Alienation proposals submitted – Handing over advance possession – Orders – Issued.

Read: 1) Government Memo No. 20264/Assn.I(1)/2013, dt: 06.11.2013.
2) G.O.Ms.No.571, Revenue(Assn-1) Dept, dt:14-09-2012 r/w G.O.Ms.No.61, dt:15-05-2015.
3) Commissioner, Tribal Welfare Dept, DO Rc.No.G1/5131/15, dt: 8.12.15.
4) Prl. Secy. to Govt. Tribal Welfare Dept, DO Lr.No.TWED/Site Problems/2015, dt: 14.12.2015.
5) SGDC & RDO, Malkajgiri Division Lr.No.B1/809/2016, dt: 9.5.16.
6) DTWO (FAC), Rc No.E/60/2015, dt: 28.5.2016.
7) AD (S&LR), RR District Rc.No.A5/1750/2016, dt: 22.06.2016.

-o0o-


ORDER:

Through the reference 4th read above, the Principal Secretary to Govt. Tribal Welfare Dept has informed that, the works sanctioned under various scheme intended for ST Educational Institution which are administratively sanctioned in the Financial Year 2013-14 are not started till date due to non-availability of site. In addition, ST working women's Hostel, ST working Men's Hostel and Girijana Bhavans are proposed in RR District and requested to arrange the suitable sites for the above purpose.

2) Accordingly vide reference 5th read above, the SGDC & RDO, Malkajgiri has submitted alienation proposals in respect of land in Sy.No.120/11, adm 2420 Sq yards of Dommara Pochampally Village of Quthbullapur Mandal for construction of ST Working Men Hostel. Further reported that, as per pahani for the year 2011.12, the land bearing Sy.No.120/11 total adm Ac.3-00 is classified as "Poramboku Sarkari", out of which an extent of (2420) Sq yards is proposed for construction of ST Working Men Hostel. Further stated that, A1 Notification has been issued by the DC & Tahsildar, Quthbullapur Mandal for calling claims and objections, but no objections were received during the stipulated time. Regarding basic value is around Rs.1,500/- per Sq yard on the road side and Rs.60,00,000/- per acre for agriculture land, whereas prevailing market value in the vicinity is about Rs.6,000/- per Sq yard and Rs.1,00,00,000/- per acre. Further proposed the land adm 2420 Sq yards in Sy.No.120/11/2 of Dommara Pochampally Village, Quthbullapur Mandal for construction of ST Working Men Hostel.

5) In the reference 6th read above, the District Tribal Welfare Officer, RR District has submitted requisition proposals in terms of GO Ms No.571, dt: 14.9.2012 in prescribed formats i.e., Appendix-XXIX (BSO-21), Agenda and Annexure-XI / Check list for allotment of land in Sy.No.120/11 extent Ac.0-20gts of Dommara Pochampally Village for construction of ST Working Men Hostel.

1 of 3



6) Through the reference 7th read above, the AD (S&LR), RR District has submitted Sub-Division Record in respect of land in Sy.No.120/11/2 extent Ac.0-20gts (2420 Sq yards) situated at Dommara Pochampally Vg, Quthbullapur (M) in favour of DTWO, RR District. The details of Sub-Division Sketch is as follows and as per Sub-Division Sketch 120/11/2 marked area is proposed for ST Working Men Hostel.

STATEMENT SHOWING THE SUB-DIVISION OF THE VILLAGE DOMMARA POCHAMPALLY, MANDAL QUTHBULLAPUR OF RANGA REDDY DISTRICT.

| Area and the classification of assignment | | | | | | | | | | | | | Particulars of the proposed Sub-Division | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| No. of present field of Sub Division | Dry / Wet or PP | Survey Area | Assessment | Name of the present Regd. Holders | Dry/Wet/PP | Sub-Division No. | Area acquired | Balance Area | Assessment | No. of proposed register holder | Signature of party | Area were well defined boundaries on the ground & whether sub-divisions have been duly demarcation | Reasons for commissions if any on the part of partition to sign in Col. No.12 | Reason for Sub-Division | Remarks |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 | 15 | 16 |
| 120 /11 | Dry | 3-00 | - | Govt | | 120/11/1 | - | 0-15 | - | - | - | - - | - | - | Balance land |
| | | | | | | 120/11/2 | 0-20 | - | - | - | - | - | - | - | ST Working Men's Hostel |
| | | | | | | 120/11/3 | 0-20 | | | | | | | | ST Boys Post Metric Hostel |
| | | | | | | 120/11/4 | 0-25 | | | | | | | | Girijan Bhavan |
| | | | | | | 120/11/5 | 0-20 | | | | | | | | ST Working Women Hostel |
| | | | | | | 120/11/6 | 0-20 | | | | | | | | ST Girls Post Metric Hostel |
| TOTAL | | 3-00 | | | | | 2-25 | 0-15 | | | | | | | |

SUB-DIVISION SKETCH

SCALE 8"=1MILE

V.B of Gowdavelly

2 of 3



- మొదటి పేజి తరువాయి

తహశీల్దార్ కార్యాలయానికి కూతవేటు దూరంలోనే ప్రభుత్వ భూమి కబ్జాలకి గురవుతుంటే..! సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్నారు.. కబ్జాదారులకు సహకరించే ధోరణితో పొంతన లేని సమాధానం చెప్పడం పలు అనుమానాలకు తావిస్తోంది.. పలానా భూమిని వివిధ శాఖలకు కేటాయించామని, తమకు సంబంధం లేదని చెప్పడం పరిపాటిగా మారింది.. ప్రభుత్వ రంగ సంస్థలకు కేటాయించిన భూములకు కస్టోడియన్‌గా వ్యవహరించే రెవెన్యూ యంత్రాంగం, అవగాహనా రాహిత్యంతో బదులిస్తున్నారు..ఐ

బ్జాదారులతో కుదుర్చుకున్న ఒప్పందంలో భాగంగానే ఈ పొంతన లేని సమాధానం అంటూ సర్వత్రా ఆరోపణలు వస్తున్నాయి.. దుండిగల్ గండిమైసమ్మ మండలం దొమ్మర పోచంపల్లి గ్రామ శివారు సర్వే నంబర్ 120 లోని ప్రభుత్వ భూమిని అప్పటి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ రఘునందన్ రావు ఐఏఎస్, 2015లో ట్రైబల్ వెల్ఫేర్ విభాగం కమీషనర్, ట్రైబల్ వెల్ఫేర్ వసతి గృహాలకోసం అనువైన ప్రభుత్వ భూమిని కేటాయించాలంటూ ప్రతిపాదనల మేరకు.. స్థానిక రెవెన్యూ అధికారులు సర్వే నెంబర్ 120/11 లోని ప్రభుత్వ భూమిని ఐదు సబ్ డివిజన్‌లుగా విభజించి 2016 జులై 8న ప్రొసీడింగ్ జారీ చేశారు.. ప్రొసీడింగ్ నెంబర్ ఎల్‌పి:3/2226/2016 కింద 0.25 గుంటలు.. ప్రొసీడింగ్ నెంబర్ ఎల్‌పి:3/2185 కింద 0.20 గుంటలు.. ప్రొసీడింగ్ నంబర్.ఎల్‌పి:3/2184 కింద 0.20 గుంటలు.. ప్రొసీడింగ్ నంబర్. ఎల్‌పి: 3/2183 కింద 0.20 గుంటలు.. ప్రొసీడింగ్ నంబర్ ఎల్‌పి: 3/2178 కింద 0.20 గుంటలు.. మొత్తం 02-25 ఎకరాల ప్రభుత్వ భూమిని ట్రైబల్ వెల్ఫేర్ మహిళా వసతి గృహాల కోసం కేటాయించారు, అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో స్థానిక శాసన సభ్యులు కె.పి వివేకానంద,ఉమ్మడి రంగారెడ్డి జిల్లా శాసన మండలి సభ్యుడు శంభిపూర్ రాజులు ట్రైబల్ వెల్ఫేర్ అధికారులతో కలసి 2019 లో భూమి పూజ చేశారు.. ఈ వ్యవహారంలో కబ్జాదారులు కోర్టుకు వెళ్లడంతో నిర్మాణాలు భూమి పూజ దశలోనే ఆగిపోయాయి.. కోర్టు పరిధిలో ఉన్నప్పటికీ ప్రభుత్వ భూమిలో అక్రమనిర్మాణాలు జోరుగా సాగుతున్నా రెవెన్యూ అధికారులు సహకరించడం గమనార్హం..

కేటాయించారు..

## ఖాళీ స్థలం కనిపిస్తే కథం..!

దొమ్మర పోచంపల్లి సర్వే నెంబర్ 120 ప్రభుత్వ భూమిలో ఎకరాల కంటే సబ్ డివిజన్‌లే ఎక్కువగా ఉన్నాయని చెప్పాలి.. మరో విషయం ఇక్కడ కబ్జాల కోసమే అన్నట్టు కొందరు ఆఫీసులు కట్టుకుని మరీ తిష్టవేశారు.. ఎవరికి కేటాయించిన స్థలమైనా..! ఏ శాఖలకు కేటాయించినా సరే.. ఖాళీగా ఉంటే చాలు కబ్జాదారుల కన్నుపడినట్టే..! దొమ్మర పోచంపల్లి సర్వే నంబర్ 120/11లో కంటైనర్‌లతో ప్రభుత్వ భూమిని ఆక్రమించడం ఫ్యాషన్ అయిపోయింది.. ఇదే తరహాలో ఈమధ్యనే బహుదూర్‌పల్లి సర్వే నెంబర్ 227 ప్రభుత్వ భూమిలోనూ కంటైనర్‌లతో ఆక్రమించారు.. అధికారుల సహకారం ఉండటంతో పెన్ పవర్ దినపత్రికలో వార్తలు రావడంతో చర్యలు మొరాయించి నప్పటికీ..! అడిషనల్ కలెక్టర్ ఆదేశాల మేరకు కూల్చివేయక తప్పలేదు.. సర్వే నెంబర్ 120/11 లో 02-25 ఎకరాల ప్రభుత్వ భూమిని అప్పటి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ రఘునందన్ రావు ఐఏఎస్ ఆదేశాలతో 9 సంవత్సరాల క్రితం స్థానిక రెవెన్యూ అధికారులు ట్రైబల్ వెల్ఫేర్ వసతి గృహల కోసం

# రైతు భరోసాపై కలెక్టర్లకు సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు

**హైదరాబాద్ పెన్ పవర్:** రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాల కలెక్టర్లకు కీలక ఆదేశాలు జారీ చేశారు. జనవరి 26 నుంచి పథకాలను అమలు చేయాలని, వీటిని ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. పథకాల అమలుపై గ్రామాల్లో, మున్సిపాలిటీల్లో సభలు నిర్వహించాలన్నారు. ఈ నెల 26 తర్వాత జిల్లాల్లో పర్యటిస్తానని రేవంత్ రెడ్డి చెప్పారు. అన్ని జిల్లాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. సాగుకు యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా చెల్లిస్తామన్నారు. పంట వేసినా, వేయకపోయినా సాగుకు అనుకూలమైన భూమికి మాత్రం రైతు భరోసా ఇవ్వాల్సిందే అన్నారు. అనర్హులకు మాత్రం రైతు భరోసా ఇచ్చేది లేదని స్పష్టం చేశారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి అర్హులను, అనర్హులను గుర్తించాలన్నారు. స్థిరాస్తి భూములు, లేఅవుట్లు, నాలా కన్వర్షన్, మైనింగ్, గోదాములు నిర్మించిన భూములు, వివిధ ప్రాజెక్టులకు సేకరించిన భూముల వివరాలను సేకరించాలన్నారు.

# కేటీఆర్‌పై మరో కేసు నమోదు..

- మొదటి పేజి తరువాయి

ట్రాఫిక్ పోలీసుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

ఫార్ములా ఈ రేస్ కేసులో జనవరి 9న కేటీఆర్ ను ఏసీబీ అధికారులు దాదాపు 7 గంటల పాటు విచారించారు. విచారణ తర్వాత ఏసీబీ ఆఫీస్ నుంచి బంజారాహిల్స్ లోని బీఆర్ఎస్ ఆఫీస్ వరకు కేటీఆర్ ర్యాలీగా వెళ్లారు. అనుమతి లేకుండా ర్యాలీ తీసి వాహనదారులకు ఇబ్బంది కల్గించడమే గాకుండా..ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘించినందుకు కేటీఆర్ పై ట్రాఫిక్ పోలీసులు ఫిర్యాదు చేశారు. జనవరి 9న విచారణ తర్వాత బయటకు వచ్చిన కేటీఆర్.. ఏసీబీ ఆఫీస్ దగ్గర మాట్లాడుతుండగా అడ్డుకున్నారు డీసీపీ.రోడ్డుపై మాట్లాడొద్దని.. పార్టీ ఆఫీస్ కు వెళ్లి ప్రెస్ మీట్ పెట్టి మాట్లాడుకోవాలని కేటీఆర్ కు సూచించారు. దీంతో మీడియాతో మాట్లాడితే మీకెందుకు భయమని డీసీపీపై కేటీఆర్ రుసరుసలాడారు.

# హైదరాబాద్ పోలీసుల భారీ ఆపరేషన్..రూ. 5కోట్లు దోచుకున్న 23 మంది సైబర్ నేరగాళ్ల అరెస్ట్..



**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు భారీ ఆపరేషన్ చేపట్టారు. ఈ ఆపరేషన్లో భాగంగా రూ. 5.29 కోట్ల మోసాలకు పాల్పడ్డ 23 మంది సైబర్ నేరగాళ్లను అరెస్ట్ చేశారు పోలీసులు. ఈ సైబర్ చీటర్స్ ఉత్తరప్రదేశ్, గుజరాత్, ఢిల్లీ, కర్ణాటక, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లో ఉంటూ సైబర్ మోసాలకు పాల్పడుతున్నట్లు గుర్తించారు పోలీసులు. తెలంగాణలో వీరిపై 30 సైబర్ క్రైమ్ కేసులు నమోదయ్యాయని తెలిపారు పోలీసులు. పోలీసులు అరెస్ట్ చేసిన కేటుగాళ్లు దేశవ్యాప్తంగా 328 కేసుల్లో నిందితులుగా ఉన్నారని.. ఇన్వెస్ట్మెంట్, డిజిటల్ అరెస్ట్, ట్రేడింగ్, ఏపీకే, జాబ్ ఫ్రాడ్ కేసుల్లో మోసాలకు పాల్పడ్డట్లు తెలిపారు పోలీసులు. 70 ఏళ్ళ బాధిత వృద్ధుడు మొబైల్ హ్యాక్ అయ్యి రూ1.9 కోట్లు మోసపోయాయని ఫిర్యాదు చేయగా.. ఈ ఆపరేషన్ చేపట్టినట్లు తెలిపారు పోలీసులు.

సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. తక్కువ పెట్టుబడి ఎక్కువ లాభం అంటూ మొబైల్ కి వచ్చే మెసేజ్ లలో ఉన్న లింకులను ఎట్టి పరిస్థితిలో క్లిక్ చేయొద్దని.. అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్ లిఫ్ట్ చేసి ఓటీపీలు వంటి కీలక సమాచారాన్ని ఇవ్వొద్దని సూచించారు పోలీసులు.

# తిరుపతి తొక్కిసలాటకు చంద్రబాబే కారణం.. కేఏ పాల్



**హైదరాబాద్ పెన్ పవర్:** తిరుపతిలో వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ల జారీ కేంద్రాల దగ్గర జరిగిన తొక్కిసలాట కలకలం రేపిన సంగతి తెలిసిందే.. ఈ ఘటనపై అధికార ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం పీక్స్ కి చేరింది. ఈ క్రమంలో ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ సీఎం చంద్రబాబును ఉద్దేశించి ఘాటైన వ్యాఖ్యలు చేశారు. తిరుపతి తొక్కిసలాట చంద్రబాబు వల్లే జరిగిందని.. ఆయన రాజీనామా చేసి నారా లోకేష్ ని సీఎం చేయాలని అన్నారు.చంద్రబాబు తిరుపతిలో పెద్ద స్టంట్ చేశారని.. తాను సీఎం అన్న సంగతి మర్చిపోయి.. నెపాన్ని మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిది అనేలా వ్యవహరించారని అన్నారు.తిరుపతి దేవస్థానం రూ. 4 లక్షల కోట్ల ఆస్తి కలిగి ఉందని.. వాటికన్ తర్వాత వేల కోట్ల ఆదాయం వచ్చే ఆధ్యాత్మిక స్థలం తిరుపతి అని అన్నారు. ఇంత ఆదాయం వస్తున్నా భక్తులను కాపాడ్డంలో ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు కేఏ పాల్. ఇది మొదటిసారి జరిగిన తప్పు కాదని.. 2019లో రాజమండ్రి పుష్కరాల్లో తొక్కిసలాటకు చంద్రబాబు నాయుడే ప్రత్యక్ష కారణమని అన్నారు.రాజమండ్రి పుష్కరాలకు సినిమా షూటింగ్ ఎక్విప్‌మెంట్ తీసుకొచ్చి అమయాక ప్రజలను బలి తీసుకున్నారని అన్నారు. కందుకూరులో జరిగిన రాజకీయ సభలో తొక్కిసలాటకు కూడా చంద్రబాబే కారణమని అన్నారు. గుంటూరులో జరిగిన తొక్కిసలాటలో కూడా ముగ్గురు చనిపోయారని..పాదయాత్ర పేరుతో తారకరత్న ప్రాణాలు పోవడానికి కారణమయ్యారని అన్నారు.తిరుపతి ఆదాయాన్ని దోచుకోడానికి గజదొంగలు తయారయ్యారని,వేల కోట్ల ఆదాయం వచ్చే చోట సెక్యూరిటీకి ఒక కోటి ఖర్చు పెట్టలేరా అని ప్రశ్నించారు. 744 మంది ఉన్న వాటికన్ సిటీని ప్రత్యేక దేశం చేసినప్పుడు తిరుపతిని ఎందుకు కేంద్ర పాలిత ప్రాంతం చేయకూడదని ప్రశ్నించారు కేఏ పాల్. లడ్డూ విషయంలో పవన్ కళ్యాణ్ డ్రామా ఆడిన పవన్ కళ్యాణ్.. ఇప్పుడు ఏం బాధ్యత తీసుకున్నారని అన్నారు.గతంలో రైల్వే ప్రమాదానికి బాధ్యత వహించి రైల్వే మంత్రి రాజీనామా చేయలేదా అని గుర్తు చేశారు కేఏ పాల్. విశాఖ సభ కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పోలీసులందరినీ అక్కడికి తరలించడం కారణంగా తిరుపతిలో ఈ దుర్ఘటన చోటుచేసుకుందని.. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు నిర్లక్ష్యం కారణంగానే జరిగిందని అన్నారు. 75 ఏళ్ల వయస్సులో ఇంకా సీఎంగా చంద్రబాబు ఉండాలా,నరేంద్ర మోదీ 75 ఏళ్లు నిండిన తర్వాత ప్రధాని పీఠం వదులుకోడానికి సిద్ధపడుతుంటే.. ఈయన ఈ వయస్సులో ఇంకా ఎందుకు సీఎంగా ఉన్నారుని ప్రశ్నించారు కేఏ పాల్. చంద్రబాబు నాయుడు రాజీనామా చేసి యనమల రామకృష్ణుడు లేదా తన కొడుకు నారా లోకేశ్ ను సీఎం చేయాలని అన్నారు. బీసీ నేత యనమల రామకృష్ణుడు సీఎంగా ఉండేందుకు అర్హుడు, సమర్థుడని.. బీసీ కులంలో పుట్టినందుకే యనమల సీఎం కాలేకపోయారని అన్నారు కేఏ పాల్.

## కేంద్రమంత్రివి... ఇన్వెస్ట్‌గేట్ ఏజెన్సీని అవమానిస్తవా?: ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**కేంద్రమంత్రి హోదాలో ఉండి అట్ల మాట్లడ్తవా**

**రేవంత్ రెడ్డిని అవమానించడం కరెక్ట్ కాదు**

**సీఎంను ఎలా గౌరవించాలో కేటీఆర్ నేర్చుకోవాలి**

**ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి**



**హైదరాబాద్ పెన్ పవర్:** బండి సంజయ్ కేంద్రమంత్రి హోదాలో ఉండి ఇన్వెస్ట్‌గేట్ ఏజెన్సీని అవమానిస్తున్నాడని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఫైర్‌అయ్యారు. ముఖ్యమంత్రి హోదాను ఏ విధంగా గౌరవించాలో కేటీఆర్ నేర్చుకోవాలని సూచించారు. సంక్రాంతి కానుకగా భూభారతిని అమలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశామని తెలిపారు. అసెంబ్లీ పాయింట్ వద్ద జీవన్‌రెడ్డి మాట్లాడుతూ 'ధరణిపేరుతో ప్రభుత్వ భూములను మింగేశారు. కబ్జాకు గురైన జాగలను వెనక్కి తీసుకుంటం. కొత్త పాస్‌పుస్తకాలు జారీ చేస్తం. కాంగ్రెస్ ప్రభుత్వంలో మళ్లీ వీఆర్వో, వీఆర్ఏ వ్యవస్థ వస్తుంది. ఎవరో ఒకరు తప్పు చేస్తే.. వ్యవస్థలకు మొత్తం ఆపాదించలేం.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అవమానించడం కరెక్ట్ కాదు' అని పేర్కొన్నారు.

## సంక్రాంతి స్పెషల్ బస్సుల్లోనూ మహిళలకు ఫ్రీ జర్నీ




**హైదరాబాద్ పెన్ పవర్:** సంక్రాంతి పండుగ సందర్భంగా రద్దీ ఎక్కువ ఉంటుండంతో టీజీఎస్ఆర్టీసీ 6432 ప్రత్యక బస్సులు నడుపుతోంది. ఈ బస్సులు పండుగకు ఊరికి వెళ్లేందుకు జనవరి 10 నుంచి 12 వరకు.. మళ్లీ తిరిగి వచ్చేందుకు జనవరి 19,20 తేదీల్లో అందుబాటులో ఉండనున్నాయి. అయితే మహాలక్ష్మి స్కీంలో భాగంగా స్పెషల్ బస్సుల్లోనూ మహిళలు ఫ్రీ జర్నీ చేయొచ్చు. ఈ బస్సులు హైదరాబాద్ లోని జేబీఎస్, ఎంజీబీఎస్,కూకట్ పల్లి,ఉప్పల్, అరంఘర్, గచ్చిబౌలి, ఉప్పల్ క్రాస్ రోడ్ల దగ్గర అందుబాటులో ఉంటాయి. వీటిని ముందుగానే బుక్ చేసుకోవచ్చు. మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ద్వారా బస్సుల్లో అదనంగా మహిళలు వచ్చే అవకాశం ఉందని.. అందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేస్తూ ఎక్కడ ఇబ్బందులు కలిగించవద్దని అధికారులను ఆదేశించారు మంత్రి పొన్నం. ప్రయాణికులకు అవసరమైతే ఆర్టీసీ మరిన్ని బస్సులు నడపడానికి సిద్ధంగా ఉందని ఆర్టీసీ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్. ప్రతి మేజర్ బస్ స్టేషన్ దగ్గర ప్రత్యేక అధికారులు ప్రయాణికులకు ఇబ్బందులు కల్గకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

## 'గేమ్ ఛేంజర్' సినిమా అదనపు షోలు, టికెట్ రేట్ల పెంపుపై హరీశ్ రావు తీవ్ర అభ్యంతరం



' **హైదరాబాద్ పెన్ పవర్:** గేమ్ ఛేంజర్' సినిమాకు అదనపు షోలు వేసుకోవడానికి అనుమతి ఇవ్వడంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు అభ్యంతరం వ్యక్తం చేశారు. సంధ్య థియేటర్ ఘటనలో ఒక మహిళ మృతి చెందారని... ఇక మీదట సినిమాలకు స్పెషల్ ప్రివిలేజ్ ఇచ్చేది లేదని అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి చెప్పారని... రెండు వారాలు కూడా తిరగక ముందే ఊసరవెల్లి సైతం సిగ్గుపడేలా మాట మార్చారని విమర్శించారు. రేవంత్ తీరు చూస్తే ఊసరవెల్లి సైతం సిగ్గు పడుతుందని అన్నారు. టికెట్ రేట్లు పెంచేదే లేదని మరో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అసెంబ్లీ సాక్షిగా చెప్పిన మాటలు కూడా నీటి మూటలయ్యాయని అన్నారు. అసెంబ్లీలో చెప్పిన మాటలకు కూడా విలువ లేకపోతే ఎలాగని హరీశ్ ప్రశ్నించారు. అసెంబ్లీని తప్పుదోవ పట్టించడం సభను అవమానించడమే అవుతుందని... రేవంత్, కోమటిరెడ్డిలపై ప్రివిలేజ్ మోషన్ పెడతామని అన్నారు. మాట తప్పం, మడమ తిప్పం అని చెప్పి... ఇప్పుడు టికెట్ రేట్ల పెంపుకు ఎలా అనుమతించారని ప్రశ్నించారు. ఎవరికి లబ్ధి చేకూర్చేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారని అడిగారు. ఒక మహిళ మృతి చెందిన దురదృష్టకర ఘటనను మరువక ముందే యూటర్న్ తీసుకున్నారని ఎద్దేవా చేశారు.

## వ్యవసాయ క్షేత్రంలో కేసీఆర్‌ను కలిసిన కేటీఆర్

### సాయంత్రం తండ్రితో తనయుడి భేటీ

### ఫార్ములా ఈ-రేసింగ్ కేసు అంశాలను తండ్రికి వివరించిన కేటీఆర్

### ఏసీబీ విచారణకు సంబంధించిన అంశాలను పంచుకున్న కేటీఆర్



**హైదరాబాద్ పెన్ పవర్:**మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కలిశారు. శుక్రవారం సాయంత్రం ఎర్రవెల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో పార్టీ అధినేతను కలిశారు. కేసీఆర్‌ను కలిసిన సమయంలో ఫార్ములా ఈ-కార్ రేసింగ్ కేసు అంశాలను వివరించారు. నిన్నటి ఏసీబీ విచారణకు సంబంధించిన వివరాలను కూడా కేసీఆర్‌తో పంచుకున్నారు. ఫార్ములా ఈ-రేసింగ్ వ్యవహారంలో కేటీఆర్ ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. దీంతో నిన్న ఆయనను ఏసీబీ విచారించింది. ఈ క్రమంలో నేడు ఆయన తన తండ్రిని కలిశారు.

# సంక్రాంతి దేనికి ప్రతీక.. ఎందుకు జరుపుకుంటారో తెలుసా..



**హైదరాబాద్ పెన్ పవర్:**దేవుడికి ఎన్నో సార్లు మొక్కాం కానీ మా మొర ఆలకించడం లేదని అంటుంటారు కొందరు. భక్తితో మొక్కకేస్పోయినా, వాళ్లను మాత్రం లక్షణంగా చూస్తున్నాడని ఆరోపిస్తుంటారు ఇంకొందరు. రోజు గుడికి వెళ్లే వాళ్లు, ఇంట్లో పూజలు చేసి. భగవంతుడిని కొలిచే వాళ్లను పట్టించుకోవడం లేదని వాపోతుంటారు మరి కొందరు. ఆ దేవుడికి మా మీద ఇంకా యకలగలేదని మరికొందరు బాధపడుతూ ఉంటారు. నిజానికి పూజలు, వ్రతాలు, ప్రార్ధన... దేవుడి మీద, సమ్మకంతో చేసేవి. మరి భగవంతుడు కరుణించాలంటే... మంచి ప్రవర్తన కలిగి ఉండాలి. కృతజ్ఞతతో మెలగాలి.
దేవుడికి పూజలు చేసేటప్పుడు కోర్కెలు తీర్చమని అడిగేటప్పుడు మనసులో ఎలాంటి దురుదేశం ఉండకూడదు. అలాగే అవి ఇతరులకు కీడు చేసేవి కాకూడదు. సుఖాలు, సంతోషాలు కావాలని దేవుడిని అడగడం కంటే నీతి నిజాయితీతో ప్రవర్తిస్తామని.. దేపుడికి మాట ఇవ్వడం ముఖ్యం. భక్తులు దేవుడిపట్ల కృతజ్ఞతతో వ్యవహరి స్తారు. అందుకోసమే పూజలు ప్రార్థరలు, వ్రతాలు చేస్తారు. అలా కాకుండా ఐశ్వర్యం, ఉద్యోగం, పదవి లాంటివి ఇవ్వాలని అడగకూడదు.తెలివి తేటలు, ప్రతిభతో మనిషి వాటిని సాధించుకోవాలి. "దేవుడా నీవే నాకు దిక్కు, నేనేం చేయను, నీవే నాకు అన్ని చేసిపెట్టాలి' అని మొక్కుకుంటే ఫలితం ఉండదని పురాణాలే చెప్తున్నాయి. ప్రతి ఒక్కరూ తప్పక ప్రయత్నం చేయాలని సూచించాయి.

**కృతజ్ఞత:**

గుడికి వెళ్లినప్పుడు దేవుడిని పూజిస్తూ, లోపలున్న చెడు స్వభావాన్ని తొలగించుకోవాలని పురాణాలు చెప్తున్నాయి. దేవుడు గుడి మాత్రమే కాదు ప్రకృతిలోని ప్రతి ఒక్కటి పూజనీయమే. సాటి మన్నుషులు, చెట్లు, పుట్టలు, ఆకులు,నదులు.. అన్నీ.అందుకే. నదులు, చెట్లను పూజించే సంప్రదాయం వచ్చింది. అంటే మనిషి జీవించ డానికి యోగపడే ప్రతిదానికీ కృతజ్ఞత తెలపాలి. పూజించడం. ప్రార్ధన చేయడం కూడా అలాంటివే.మన వేదాలు, ఉపనిషత్తులు సృష్టిలోని ప్రతి దానిలోనూ భగవంతుడిని చూడాలని చెప్పాయి. ప్రతి ఒక్కరూ తనలాగే చూడగలిగితే జీవితం సంతోషంగా సాగిపోతుంది.ప్రకృతి పట్ల కృతజ్ఞతతో ఉండటం అంటే ప్రకృతిని నాశనం చేయకుండా. ప్రకృతితో కలిసి బతకడమే. అలా జీవించగలిగినప్పుడే ఎలాంటి విపత్తులు రావు.

**రైతుల పండుగ**

సంక్రాంతి కూడా ప్రకృతికి కృతజ్ఞత చెప్తూ జరుపుకునే పండుగే. ఈ పండుగ నాటికి రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం ఇంటికి చేరుతుంది. అందుకే సంతోషంతో ఈ పండుగ చేసుకుంటారు. తమకు వ్యవసాయంలో సహాయం చేసిన పశువులకు కృతజ్ఞతతో పూజిస్తారు. విత్తనం వేసింది మొదలు పంట నూర్పుళ్ళ వరకు సహాయం చేసినందుకు కూలీలకు పండిన ధాన్యంలో కొంత ఇస్తారు.
అలాగే గంగిరెద్దుల హరిదాసులు, జంగాలు అందర ఈ పండగ రోజుల్లో కనిపిస్తారు. ప్రజలు సంతోషంగా వాళ్లకు దానధర్మాలు చేస్తారు. అందరూ కలిసి జీవించే సమైఖ్య జీవనానికి ప్రతీక సంక్రాంతి పండుగ. అలాగే దేవుడికి కృతజ్ఞతతో పూజలు చేస్తారు. కళ్లాపి చల్లడం. ముగ్గులు వేయడం. గొబ్బిళ్ళు పెట్టడం, పతంగులు ఎగరవేయడం. భోగిమంటలు వేయడం ద్వారా ఈ పండగ రోజుల్లో ప్రకృతిని అరాధిస్తారు. అందుకే ప్రజలు ఒకరితో మరొకరు కృతజ్ఞతతో మెలగాలని వాటి చెప్పే పండుగ ఇది.

# కేసీఆర్ ఢిల్లీకి వెళ్లి కాంగ్రెస్‌కు కప్పం కడుతున్నందుకే రేవంత్ రెడ్డి ఏమీ చేయలేకపోతున్నారా?: బండి సంజయ్

### ఫార్ములా కేసులో కేటీఆర్ అరెస్టైతే ఆందోళనలు ఎందుకు చేయాలని ప్రశ్న

### కేటీఆర్ స్వతంత్ర సమరయోధుడా? అని ఆగ్రహం

### కేటీఆర్ ఇష్టారీతిన మాట్లాడుతుంటే రేవంత్ రెడ్డి మౌనంగా ఎందుకు ఉంటున్నాడని ప్రశ్న



**హైదరాబాద్ పెన్ పవర్:**కేసీఆర్ ఢిల్లీకి వెళ్లి కాంగ్రెస్ పార్టీకి కప్పం కడుతున్నందుకే రేవంత్ రెడ్డి వారిని ఏమీ చేయలేకపోతున్నారా? అని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై మండిపడ్డారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఫార్ములా ఈ-కార్ రేస్ కేసులో కేటీఆర్ అరెస్టైతే ఆందోళనలు ఎందుకు చేయాలని ప్రశ్నించారు. కేటీఆర్ ఏమైనా స్వతంత్ర సమరయోధుడా? అని నిలదీశారు. ప్రభుత్వ సొమ్మును అక్రమంగా కట్టబెట్టారని ఆరోపించారు.ఇప్పుడేమో బీఆర్ఎస్ నేతలు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఫార్ములా ఈ-రేసులో కేబినెట్ ఆమోదం లేకుండానే విదేశీ కంపెనీకి అత్యవసరంగా కోట్లాది రూపాయలను విడుదల చేయాల్సిన అవసరం ఏం వచ్చిందన్నారు. ఫార్ములా ఈ రేస్‌తో ప్రభుత్వానికి రూ.700 కోట్లు లాభం వచ్చిందని కేటీఆర్ అంటున్నారని, మరి ఆ లాభాలు ఎక్కడ వచ్చాయో చూపించాలని సవాల్ విసిరారు. లొట్టపీసు సీఎం... లొట్టపీసు ప్రభుత్వమని కేటీఆర్ మాట్లాడుతుంటే రేవంత్ రెడ్డి ఎందుకు మౌనంగా ఉంటున్నాడని నిలదీశారు. కేటీఆర్‌పై ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. కేటీఆర్ అడ్డగోలుగా తిడుతున్నా పట్టించుకోకపోవడానికి కారణమేమిటన్నారు. కేసీఆర్ కాంగ్రెస్ పెద్దలకు కప్పం కడుతున్నారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య చీకటి ఒప్పందం ఉందని, ఆ రెండు పార్టీలు ఒక్కటేనని ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ డ్రామాపై బీజేపీ రాజీలేని పోరాటం చేస్తుందన్నారు.

# వైకుంఠ ఏకాదశి రోజు.. తిరుమల వేంకటేశ్వరస్వామి10 మహిమలు తెలుసుకుందామా..!




**హైదరాబాద్ పెన్ పవర్:**కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల వేంకటేశ్వరస్వామి అని ఎందుకు అంటారు.. ఎందుకు ఆ వెంకన్న ప్రత్యక్ష నారాయణుడు అయ్యారు.. వైకుంఠ ఏకాదశి..ఈ పర్వదినం రోజున..తిరుమల వెంకన్న 10 మహిమలను తెలుసుకుందాం..

**వేంకటేశ్వరస్వామి విగ్రహానికి జుట్టు :**
తిరుమల వేంకటేశ్వరస్వామి మూల విరాట్ విగ్రహానికి..వెంకన్న తలకు జుట్టు ఉంటుందని చెబుతారు పండితులు.ఈ జుట్టు ఎప్పుడూ చిక్కుపడదు..ఎంతో మృదువుగా ఉంటుంది. వేంకటేశ్వ రస్వామి ఇక్కడ నివాసం ఉంటున్నారు..సజీవంగా జీవిస్తున్నారు అనటానికి ఇదే నిదర్శనం అని భక్తులు నమ్ముతారు. మూల విరాట్ కు పూజలు చేసే పండితులు కూడా ఇదే చెబుతారు.

**సముద్రపు అలల శబ్దం**
స్వామి వారి మూల విరాట్ విగ్రహం భుజ కీర్తుల వద్ద , వీపు భాగంలో ఎప్పుడూ తడిగానే ఉంటుందని.. ఆ ప్రదేశంలో సముద్ర గోషా వినపడుతుందని అంటుంటారు పండితులు. అంతే కాదు స్వామి వారి వెనక భాగంలో పెద్ద సొరంత మార్గం కూడా ఉంటుందట. ఆ సొరంగ మార్గం ద్వారా పూలను వేస్తుంటాని అంటుంటారు.

**అద్భుతమైన కర్ర**
తిరుమలలో ఆలయ ప్రధాన ద్వారం కుడి వైపున ఓ కర్ర ఉంటుంది. భగవంతుడైన బాలాజీని తన చిన్నతనంలో ఈ కర్రతో కొట్టారని.. దాని కారణంగా అతని గడ్డం గాయపడిందని చెబుతారు. ఈ కారణంగా నాటి నుంచి నేటి వరకు ప్రతి శుక్రవారం గంధపు పేస్ట్ ను లార్డ్ బాలాజీ గడ్డం మీద పూయడం వల్ల ఆయన గాయం మానుతుందని చెబుతుంటారు.

ఎప్పటికీ వెలిగే దీపాలు
తిరుమలలో లార్డ్ బాలాజీ ఆలయంలో ఎల్లప్పుడు దీపాలు వెలుగుతూనే ఉంటాయి. ఈ దీపంలో ఎప్పుడూ నూనె గానీ, నెయ్యి గానీ పోయరు. ఏళ్ల తరబడి వెలుగుతున్న ఈ దీపాన్ని ఎవరు ఎప్పుడు వెలిగిస్తారో ఎవరికీ తెలియదు.

విగ్రహం మధ్యలో లేదా కుడి వైపున ఉంటుంది
తిరుమల ఆలయంలో మరో ప్రత్యేకత ఉంది. బాలాజీ గర్భగుడి లోపలికి వెళ్ళినప్పుడు గర్భగుడి మధ్యలో విగ్రహం ఉన్నట్లు కనిపిస్తుంది. గర్భగుడి నుండి బయటకు వచ్చి చూస్తే విగ్రహం కుడి వైపున ఉన్నట్లు కనిపిస్తూ ఉంటుంది.

**పచ్చి కర్పూరం**
లార్డ్ బాలాజీ విగ్రహానికి ప్రత్యేకమైన పచ్చి కర్పూరం పూస్తారు. ఏదైనా రాయికి ఈ పచ్చి కర్పూరం పూస్తే కొంత సమయం తర్వాత పగుళ్లు వస్తాయని శాస్త్రీయ అభిప్రాయం ఉంది. అయినా లార్డ్ బాలాజీ మహిమల వల్లే విగ్రహాన్ని ప్రభావితం చేయదని భక్తుల నమ్మకం.

**గంధపు ముద్దను గురువారం పూయాలి**
లక్ష్మీదేవి బాలాజీ హృదయంలో నివసిస్తుందని భక్తుల నమ్మకం. ఇది తిరుమల ప్రతి గురువారం బాలాజీకి పూసే గంధం తెలియజేస్తుంది. ప్రతి గురువారం బాలాజీని అలంకారం నుండి పూర్తిగా తొలగించి స్నానం చేసి, గంధం పూసినప్పుడు అమ్మవారి ఉనికి వెల్లడి అవుతుంది. గంధపు ముద్దను తీసివేస్తే, గుండెకు పూసిన చందనంలో లక్ష్మీ దేవి చిత్రం కనిపిస్తుందట.

**కింద ధోతీ, పైన చీర**
ప్రతిరోజు భగవంతుని విగ్రహాన్ని కింద ధోతీ, పైన చీరతో అలంకరిస్తారు. ఎందుకంటే లక్ష్మీదేవి రూపం బాలాజీలోనే ఉందని నమ్ముతారు. ఇలా చేయడం ద్వారా స్వామివారితోపాటు అమ్మవారిని సేవించినట్లు పూజారులు, భక్తు లునమ్ముతారు.

**ప్రత్యేకమైన గ్రామం**
లార్డ్ బాలాజీ కి అలంకరించే పూలకోసం ఏకంగా ఓ ప్రత్యేక గ్రామమే ఉంది. ఆలయానికి 23 కిలోమీటర్ల దూరంలో ఈ గ్రామం ఉంది. బయటి వ్యక్తులు ఎవరికీ ఇక్కడికి ప్రవే శం ఉండదు. ఇక్కడి ప్రజలు జీవనం ఎంతో క్రమశిక్షణతో సాగుతుందట. ఈ గ్రామంలో మహిళలు కుట్టిన బట్టలు ధరించరు.బాలాజీకి నైవేద్యంగా పెట్టే పండ్లు, పూలు, పాలు, పెరుగు, నెయ్యి అన్నీ ఇక్కడి నుంచే వస్తాయని చెబుతుంటారు.

పూర్తి సజీవంగా ఉన్న విగ్రహానికి చెమటలు

తిరుమలలో లార్డ్ బాలాజీ అనేక మహిమలు ఉన్నాయని పూజరులు చెబుతుంటారు.. వీటిలో లార్డ్ బాలాజీ విగ్రహం ప్రత్యేకమైన మృదువైన రాతితో ఉన్నప్పటికీ..ఇది పూర్తి సజీవంగా ఉంటుందట. ఆలయ పరిసరాలు ఇక్కడ చాలా చల్లగా ఉంటాయి. అయినప్పటికీ బాలాజీ తన శరీరంపై వేడి, చెమట చుక్కలు కనిపిస్తాయని, లార్డ్ బాలాజీ వెనుకభాగం కూడా తేమగా తఉందని నమ్ముతారు.

# సంక్రాంతికి 6432 ప్రత్యేక బస్సులు

**హైదరాబాద్ పెన్ పవర్:**సంక్రాంతి పండుగకు ప్రయాణికులు ఇబ్బంది పడకుండా ఉండేందుక టీజీఎస్ఆర్టీసీ ప్రత్యేక చర్యలు తీసుకుంది. సంక్రాంతి పండుగకు 6432 ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ ప్రత్యేక బస్సులు జనవరి 10 నుంచి నడుపుతున్నట్లు చెప్పారు. ప్రయాణికులకు అవసరమైతే ఆర్టీసీ మరిన్ని బస్సులు నడపడానికి సిద్ధంగా ఉందని ఆర్టీసీ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి మేజర్ బస్ స్టేషన్ దగ్గర ప్రత్యేక అధికారులు ప్రయాణికులకు ఇబ్బందులు కల్గకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ద్వారా బస్సుల్లో అదనంగా మహిళలు వచ్చే అవకాశం ఉందని అందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేస్తూ ఎక్కడ ఇబ్బందులు కలిగించవద్దని అధికారులను ఆదేశించారు.




మరోవైపు ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యాలకు మంత్రి పొన్నం ప్రభాకర్ సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. సంక్రాంతి పండగ పూట ప్రయాణికులను అదనపు చార్జీల పేరుతో దోపిడికి గురి చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రస్తుతం ఉన్న చార్జీలనే వసూలు చేయాలని అదనంగా వసూలు చేస్తే ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు సీజ్ చేస్తామని తెలిపారు. ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యాలు అదనంగా వసూలు చేస్తే ప్రయాణికులు రవాణా శాఖ అధికారుల దృష్టికి తీసుకురావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రయాణికులకు సూచించారు. అధికారులు ఫీల్డ్ లోనే ఉండాలని నిరంతరం తనిఖీలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడ ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా వెంటనే స్పందించాలన్నారు. అదనపు చార్జీలు వసూలు చేసినట్లు తమ దృష్టికి వస్తే బస్సులు సీజ్ చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తమ ప్రభుత్వం ప్రయాణికుల భద్రత, సంక్షేమనికే ప్రాధానత్య కల్పిస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తు చేశారు. ప్రయాణికులు పండగ సమయంలో జాగ్రత్తగా గమ్య స్థానాలకు వెళ్లాలని సూచించారు.

## మైక్రోసాఫ్ట్ షాక్ : పని చేయనోళ్ల ఉద్యోగాలు పీకేస్తున్నాం..




**హైదరాబాద్ పెన్ పవర్:**ఐటీ ఇండస్ట్రీలో లేఆఫ్స్ అన్నది మాములు విషయం అయిపోయింది.. మొన్నటి దాకా లేఆఫ్స్ గురించి భయపడ్డ ఉద్యోగులు ఇప్పుడు రేపో మాపో తమ వంతు కూడా వస్తుంది అన్న వైరాగ్యంలో పడిపోయారు. దిగ్గజ సంస్థలు కూడా కాస్ట్ కటింగ్ పేరిట పెద్ద ఎత్తున ఉద్యోగాల కోత కోస్తున్నాయి. అయితే..వేగంగా అభివృద్ధి చెందుతున్న ఏఐ కూడా లేఆఫ్స్ కి ప్రధాన కారణమని చెప్పచ్చు. ఇదిలా ఉండగా.. తాజాగా ప్రముఖ ఐటీ దిగ్గజం మైక్రోసాఫ్ట్ కూడా ఉద్యోగాల కోతకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. భారీ లేఆఫ్స్ కాకపోయినా పెర్ఫార్మన్స్ పేరిట కొంతమంది ఉద్యోగులకు ఉద్వాసన పలకనున్నట్లు తెలుస్తోంది.సుమారు 2లక్షల 28వేల మంది ఉద్యోగులు ఉన్న మైక్రోసాఫ్ట్ లో ప్రస్తుతం పెర్ఫార్మన్స్ ఎన్ని ఉద్యోగాలు తీసేస్తున్నారన్న అంశంపై అధికారిక సమాచారం లేదు. ఈ ఉద్యోగాల కోత వల్ల మైక్రోసాఫ్ట్ ఆదాయంపై ఎలాంటి ప్రభావం లేదని.. ఈ ఆర్థిక సంవత్సరానికి గాను 38శాతం మార్జిన్ సొంతం చేసుకున్నట్లు సంస్థ తెలిపింది. అయితే.. గతేడాది 29శాతం ఉన్న స్టాక్ పర్ఫామెన్స్ ఈ ఏడాది మాత్రం 12 శాతానికే పరిమితమైనట్లు తెలిపింది మైక్రోసాఫ్ట్.

## రిసార్ట్‌లో ప్రేమజంట ఆత్మహత్య..అసలేం జరిగింది.?



**హైదరాబాద్ పెన్ పవర్:**సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం బుసరెడ్డి పల్లి గ్రామ శివారులో విషాదం చోటుచేసుకుంది. హరిత రిసార్ట్ లోని గదిలో ప్రేమ జంట ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. జనవరి 9న సాయంత్రం హరిత రిసార్ట్ లో రూమ్ అద్దెకు తీసుకున్నారు యువతీ యువకుడు. జనవరి 10న మధ్యాహ్నం అయినా గది తెరవకపోవడంతో రిసార్ట్స్ యాజమాన్యం పోలీసుల సమక్షంలో డోర్ తెరిచిచూడగా ఇద్దరు ఫ్యాన్ కు ఉరేసుకుని విగత జీవులుగా పడి ఉన్నారు . పోలీసులు డెడ్ బాడీని కిందకు దించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతులు నారాయణఖేర్ పరిధిలోని నిజాంపేట వాసులు ఉదయ్ కుమార్, మౌనికగా పోలీసులు గుర్తించారు. ఇరు కుటుంబాలు వీళ్ల ప్రేమ పెళ్లికి ఒప్పుకోలేదనే కారణంతోనే ప్రేమికులిద్దరు ఆత్మహత్య చేసుకున్నారని పోలీసుల ప్రాథమికంగా నిర్ధారించారు. మృతదేహాలను పోస్టుమార్టం కోసం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

# చిరు వ్యాపారికి రూ. 210 కోట్ల కరెంట్ బిల్




**హైదరాబాద్ పెన్ పవర్:** రెగ్యులర్ గా వచ్చే కరెంట్ బిల్లు కొంచెం పెరిగినా కంగారు పడిపోతుంటాం. అలాంటిది ఏకంగా కోట్లలో కరెంట్ బిల్లు వస్తే..? వారి పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. హిమాచల్ ప్రదేశ్ హమీర్పూర్ జిల్లా జట్టాన్ గ్రామానికి చెందిన చిరు వ్యాపారి లలిత్ ధిమాన్ కు సాధారణంగా రూ. 3 వేల లోపే కరెంట్ బిల్లు వచ్చేది. అలాంటిది తాజాగా రూ. 2,10,42,08,405 బిల్లు రావడంతో ఆయన షాక్ తిన్నాడు. విద్యుత్ కార్యాలయానికి వెళ్లి ఫిర్యాదు చేశాడు. బిల్లు రికార్డులను పరిశీలించిన అధికారులు సాంకేతిక లోపం వల్లే అధిక బిల్లు వచ్చిందని పేర్కొన్నారు. బిల్లు రూ. 4,047 అని సవరించడంతో లలిత్ ఊపిరి పీల్చుకున్నాడు. గతంలో కూడా ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. గుజరాత్ లో టైలర్ పని చేసే అన్సారీకి రూ. 86 లక్షల కరెంట్ బిల్లు వచ్చింది.

## మణికొండ లో హైడ్రా కూల్చివేతలు

**హైదరాబాద్ పెన్ పవర్:** నెక్నాంపూర్ లోని లేక్ వ్యూ విల్లాస్ లోహైడ్రా అధికారులు కూల్చివేతలు చేపట్టారు.నెక్నాంపూర్ చెరువును కబ్జాదారులు కబ్జా చేసినట్లు గుర్తించారు. అక్రమంగా వెలసిన నిర్మాణాలను కూల్చివేసారు. గతంలో రెవెన్యూ,జీహెచ్ఎంసి అధికారులతో పాటు హెచ్ఎండిఏ అధికారులు కూల్చివేతలు చేపట్టారు. మూడుసార్లు కూల్చివేసినా యధావిధిగా అక్రమ నిర్మాణాలు చోటు చేసుకున్నాయి. ఈ సారి హైడ్రా కమిషనర్ రంగనాథన్ అదేశాల మేరకు కూల్చివేతలు, భారీ పోలీస్ బందోబస్తు నడుమ కొనసాగాయి. గురువారం నాడు హైడ్రా కమిషనర్ రంగనాథ్ చిన్న చెరువును సందర్శించారు. 24 గంటల్లోనే యాక్షన్ ప్లాన్ మొదలుపెట్టింది హైడ్రా.

## ఇద్దరు దొంగలకు దేహశుద్ది

**హైదరాబాద్ పెన్ పవర్:**తూప్రాన్ మండలం యావపూర్ గ్రామ శివారులో స్థానికులుఇద్దరు దొంగలకు దేహశుద్ధి చేసారు. గురువారం అర్ధరాత్రి ఇనుపరాడ్లు, బోర్ మోటార్ల కేబుల్ వైర్లు చోరీ చేస్తూనీడగా రైతులు పట్టుకుని చితకబాదారు తరువాత ఇద్దరిని పోలీసులకు అప్పగించారుర.

## వైకుంఠ ఏకాదశి..

## ఆలయాలకు పోటెత్తిన భక్తులు

**హైదరాబాద్ పెన్ పవర్:** వైకుంఠ ఏకాదశి వేడుకలు తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా ప్రారంభమయ్యాయి. తిరుమలలో స్వామివారికి ఏకాంతంగా కైంకర్యాలు, అభిషేకాలు నిర్వహించిన అనంతరం 4.30 గంటల నుంచి భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. భద్రాచలంలో ఉదయం 5 గంటలకు భక్తులకు సీతారామచంద్ర స్వామివారి దర్శన భాగ్యం కల్పించారు. యాదగిరిగుట్టలో స్వామి దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. గరుడ వాహనంపై వాసుదేవుడి రూపంలో స్వామివారు ఉత్తర ద్వార దర్శనం ఇవ్వనున్నారు

# కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య బ్యాగ్ పంచాయితీ.. సోషల్ మీడియాలో రచ్చ




**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణలో ఫార్ములా ఈ రేసు వ్యవహారంతో రాజకీయాలు వేడెక్కాయి. ఈ కేసులో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను ఏసీబీ విచారించిన విషయం తెలిసిందే. కేటీఆర్ అరెస్టు తప్పదనే ప్రచారం కూడా జరుగుతోంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ చేసిన ట్వీట్ వైరల్ గా మారింది. 'ఏసీబీ ఆఫీసులో పదేళ్లుగా ఓ నల్ల బ్యాగు పడి ఉంది. ఎవరిదో చెప్పుకోండి' అంటూ ఓ బ్యాగు ఫొటోతో బీఆర్ఎస్ పార్టీ తన అధికారిక ట్విట్టర్ హ్యాండిల్ లో ఓ పోస్టు పెట్టింది. ఓటుకు నోటు కేసును పరోక్షంగా ప్రస్తావిస్తూ చేసిన ఈ ట్వీట్ కు కాంగ్రెస్ పార్టీ వెంటనే కౌంటర్ ఇచ్చింది. 'ఆ బ్యాగును చూసి కేటీఆర్ తెల్లమొహం వేశాడా.. ఆ బ్యాగులోనే 2014 నుంచి మీరు (బీఆర్ఎస్ నాయకులు) చేసిన అవినీతి చిట్టా ఉంది' అంటూ బీఆర్ఎస్ పార్టీ ట్వీట్ ను రీట్వీట్ చేసింది."ఫార్ములా ఈ కార్ రేస్ స్కాం, ఔటర్ రింగు రోడ్డు దోపిడీ, కాళేశ్వరం స్కాం, అక్రమ ఫోన్ ట్యాపింగ్, విద్యుత్ కొనుగోళ్లలో అవకతవకలు, ప్రభుత్వ భూముల అక్రమ అమ్మకాలు, కవిత లిక్కర్ స్కాం, ధరణి పోర్టల్ తో చేసిన భూ దోపిడీ, స్కీంల పేరుతో చేసిన స్కాంలు, గొర్రెల స్కాం, సర్పంచ్ లకు ఎగ్గొట్టిన బిల్లులు, మీరు చేసిన 7 లక్షల కోట్ల అప్పుల వివరాలు, దళితులపై మీ దౌర్జన్యాలు.. ఇవే కాదు ఇంకా చాలా ఉన్నాయి. మీ బీఆర్ఎస్ దోపిడీ దొంగల అవినీతి వివరాలను నింపడానికి ఆ ఒక్క బ్యాగు సరిపోదు, ఇంకా చాలా బ్యాగులను నింపాల్సి ఉంది. కేటీఆర్ విచారణకు వెళ్ళిన ప్రతిసారి బ్యాగులను లెక్కించమని చెప్పండి" అంటూ కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్ నేతలకు కౌంటర్ ఇచ్చింది.

# అల్లు అరవింద్ బర్త్ డే సెలెబ్రేషన్స్.... పుష్ప కా బాప్ అంటూ తండ్రికి విషెస్ చెప్పిన బన్నీ..






**హైదరాబాద్ పెన్ పవర్:**టాలీవుడ్ ప్రముఖ సీనియర్ ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ పుట్టినరోజు కావడంతో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తన తండ్రికి సోషల్ మీడియా వేదికగా బర్త్ డే విషెష్ తెలిపాడు. ఇందులోభాగంగా "పుట్టినరోజు శుభాకాంక్షలు నాన్న. మీ ఉనికితో మా జీవితాలను చాలా ప్రత్యేకంగా చేసినందుకు ధన్యవాదాలు." అంటూ ఎక్స్ లో ట్వీట్ చేశాడు. అలాగే కుటుంబ సభ్యులతో కలిసి కేక్ కట్ చేస్తున్న ఫొటోస్ కూడా షేర్ చేశాడు. ఇందులో కొడుకులు అల్లు శిరీష్, బాబీ, అల్లు అర్జున్, కోడలు అల్లు స్నేహా రెడ్డి తదితరులు కేక్ కట్ చేస్తూ అల్లు అరవింద్ సంతోషంగా సెలబ్రేట్ చేసుకున్నారు. అయితే ఈ ఫోటోలలో "పుష్ప కా బాప్" అని రాసి తయారు చేసిన కేక్ ఆసక్తికరంగా మారింది. ఈ ఫోటోని అల్లు అర్జున్ సోషల్ మీడియాలో షేర్ చేయడంతో తెగ వైరల్ అవుతోంది. దీంతో పలువురు బన్నీ అభిమానులు కూడా ఈ కేక్ ఫోటోని షేర్ చేస్తూ అల్లు అరవింద్ కి విషెష్ చెబుతున్నారు. అల్లు అర్జున్ గత ఏడాది చివరిలో వచ్చిన పుష్ప 2: ది రూల్ తో ఇండస్ట్రీ హిట్ అందుకున్నాడు. ఈ సినిమాలో పుష్ప రాజ్ పాత్రలో అల్లు అర్జున్ నటించగా ఆడియన్స్ బాగానే కనెక్ట్ అయ్యారు. అంతేకాదు వరల్డ్ వైడ్ గా ఈ సినిమా రూ.1800 కోట్లు పైగా కలెక్ట్ చేసింది. టాలీవుడ్ సినీ చరిత్రలోనే అత్యధిక కలెక్షన్స్ సాధించిన సినిమా పుష్ప 2 రికార్డులు క్రియేట్ చేసింది. దీంతో పుష్ప క్యారెక్టర్ పేరునే కేక్ పై రాసి విషెష్ చెప్పడంతో ఈ విషయం సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. ఈ విషయం ఇలా ఉండగా ప్రస్తుతం అల్లు అరవింద్ తెలుగులో తండేల్ అనే సినిమా ని నిర్మిస్తున్నాడు. ఈ సినిమాలో ప్రముఖ హీరో నాగ చైతన్య, సాయిపల్లవి జంటగా నటిస్తున్నారు. తండేల్ సినిమా ఫిబ్రవరి 7న రిలీజ్ కాబోతోంది. అలాగే త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో వస్తున్న అల్లు అర్జున్ సినిమాని కూడా నిర్మిస్తున్నాడు. ఈ సినిమా త్వరలోనే పట్టాలెక్కబోతోంది.

# మెట్రో రైలులో అనాథలతో మైనంపల్లి జన్మదిన వేడుకలు

**హైదరాబాద్ పెన్ పవర్:** మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మైనంపల్లి హనుమంతరావు జన్మదినం సందర్భంగా... ఆయన అనుచరులు, అభిమానులు వినూత్నంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మెదక్ జిల్లాకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత అరుణార్తి వెంకటరమణ, మెట్రో రైల్ పైన మైనంపల్లి చిత్రపటాలు ఏర్పాటు చేసి జన్మదిన శుభకాంక్షలు తెలిపారు. వినూత్నంగా తెలియ జేసిన ఈ జన్మదిన శుభాకాంక్షలు పట్ల మెట్రో ప్రయాణికులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ చూశారు. దీంతోపాటు అనాథ పిల్లలకు ఆ రైల్ లో ఉచితంగా ప్రయాణం ఏర్పాటు చేశారు. అలాగే ఆ పిల్లలకు పండ్లు, బిస్కెట్లు, స్కూల్ బ్యాగ్ కిట్స్ ను అందజేశారు. ఒక నాయకుడి జన్మదిన పది మందికి ఉపయోగకరంగా ఉండేట ట్లు జరుపు కోవడాన్ని పలువురు ప్రయాణికులు అభినందిం చారు. నీరు పేదలకు అనునిత్యం అండగా ఉండే మైనంపల్లి ఆయురారోగ్యాలతో జీవించాలని మరిన్ని ఉన్నత పదవులు అధిష్టించాలని అరుణా ర్తి వెంకటరమణ ఆకాక్షించారు.

# మంత్రులలో అసంతృప్తి దేనికో

**హైదరాబాద్ పెన్ పవర్:** మర్యా ద కరువైతే మనసు చివుక్కుమంటుంది. పదవులు కట్టబెట్టినా.. పవర్ ఇచ్చినా.. మర్యాద తక్కువైతే.. మనసు తట్టుకోలేదు. తెలంగాణ మంత్రులకు ఇప్పుడలాంటి కష్టమే వచ్చింది.. అదేంటి అసలే మంత్రులు.. ఎక్కడికెళ్లినా మర్యాద టన్నుల కొద్దీ ఉంటుంది. అలాంటి వాళ్లు ఎందుకు ఫీలయ్యారనే డౌట్ పొలిటికల్ సర్కిళ్లలో బిగ్ డిబేట్ పాయింట్‌గా మారింది.తెలంగాణలో కాంగ్రెస్ అధికార పగ్గాలు చేపట్టిన తర్వాత తొలిసారి పొలిటికల్ అడ్వయిజరీ కమిటీ సమావేశమైంది. ఏఐసీసీ నేత కేసీ వేణుగోపాల్ సమక్షంలో, పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షీ ఆధ్వర్యంలో ఆ సమావేశం జరిగింది. అదే ఇప్పుడు తెలంగాణ మంత్రుల అలకకు కారణమైందట. ఈ సమావేశం జరుగుతుందని తెలిసినప్పటి నుంచి ఏం విషయాలు మాట్లాడాలో, ఏయే అంశాలను ప్రస్తావించాలో పెద్ద హోంవర్క్ చేశారట మంత్రులు.కాంగ్రెస్ పెద్దలు సమావేశానికి పీఏసీ సభ్యులను మాత్రమే ఆహ్వానించి మంత్రులకు బిగ్ ట్విస్ట్ ఇచ్చారు.. దీంతో ఇన్విటేషన్ లేని మంత్రులు అవమానంగా ఫీలవుతున్నారనేది గాంధీభవన్‌లో వినిపిస్తున్న గాసిప్.మొదటి నుంచి పీఏసీ మీటింగ్ అని చెప్పుకొచ్చారు. పీఏసీ సభ్యులను ఎలాగూ ఆహ్వానిస్తారు. ఇక మంత్రులను కూడా పిలుస్తారని ఊహించుకున్నారు. కానీ వారి ఆశలు అడియాశలు అవ్వడంతో ఆ మంత్రులంతా గుర్రుగా ఉన్నారట. ఇంతకీ పీఏసీ సమావేశానికి మంత్రులెందుకు అంత ఆసక్తి కనబరిచారనేది బహిరంగ చర్చగా మారిందిఏఐసీసీ సంస్థాగత జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ పీఏసీ మీటింగ్‌కు హాజరవుతున్నారని తెలిసి మంత్రులంతా ఇంట్రెస్ట్ చూపించారు. కానీ నాలుగేళ్ల కింద నియమించిన 23 మంది పీఏసీ సభ్యులకు మాత్రమే ఆహ్వానాలు అందాయని



టాక్.. దీంతో అసంతృప్తికి గురైన సదరు మంత్రులు పార్టీ ముఖ్య నేతలకు ఫోన్లు కొట్టి తమ అసంతృప్తిని తెలియజేస్తున్నారనేది టాక్. నాలుగేళ్ల కింద వేసిన కమిటీని అప్‌డేట్ చేయలేదు, కనీసం కేసీ వచ్చిన సందర్భంగానైనా గౌరవప్రదంగా పిలుపు లేదని నారాజ్ అయ్యారంట.. పార్టీ, ప్రభుత్వానికి సంబంధించిన అంశాలపై చర్చలో తమ భాగస్వామ్యం అవసరం లేదా అని ప్రశ్నించారట.త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రభుత్వం సన్నద్ధమవుతున్న నేపథ్యంలో పలు సూచనలు ఇవ్వాలని భావించారట మంత్రులు.. కానీ కీలకమైన సమావేశానికి ఆహ్వానించకుండా అవమానించారని రగిలిపోతున్నారని టాక్.. మరి ఈ వ్యవహారాన్ని పార్టీ అధిష్టానం ఎలా డీల్ చేస్తుంది? మంత్రులను ఎలా సముదాయిస్తారనేది ఇంట్రెస్టింగ్‌గా మారింది.

# పంచాయితీల నుంచి ట్రాక్టర్లు జప్తు

**హైదరాబాద్ పెన్ పవర్:** పల్లెల్లో పారిశుద్ధ్య నిర్వహణకు కొనుగోలు చేసిన చెత్త సేకరణ ట్రాక్టర్ల బకాయిల పంచాయితీ ముదిరింది. పంచాయతీల్లో నిధుల కొరత కారణంగా ట్రాక్టర్ల కొనుగోలుకు సం బంధించి కిస్తీలు చెల్లించకపోవడంతో టాక్టర్లను జప్తు చేస్తామంటూ షోరూం యజమా నులు పంచాయతీల కార్యదర్శులకు నోటీసులు జారీ చేస్తున్నారు. నిర్మల్ జిల్లా అధికారుల్లో కలవరం సృష్టిస్తున్నది. లీడ్ బ్యాంకు ఆఫ్ ఇండియా అధికారులు ఇప్పటికే కలెక్టర్ అభిలాష అభినవ్, స్థానిక సంస్థ ల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డీపీవో శ్రీనివాస్‌కు సమాచారం ఇచ్చారు.దీంతో షోరూంల యజమానులతో సంప్రదింపులు చేస్తున్నారు. ఆరు నెలల నుంచి సంప్రదింపులకే పరిమితమవుతున్నారని బకాయిలు చెల్లించడం లేదని యజమానులు తెలిపారు. నిర్మల్ జిల్లాలోని 2021-22 సంవత్సరంలో ప్రభుత్వ గ్యారంటీ కింద టాక్టర్లు మంజూరు చేసింది. జీరో అడ్వాన్స్ కింద ప్రతి గ్రామ పంచాయతీకి ట్రాక్టర్‌ను కొనాలని అప్పట్లో ప్రభుత్వం ఒత్తిడి తెచ్చింది. జిల్లా మొత్తం 396 గ్రామ పంచాయతీలు ఉండగా 396 ట్రాక్టర్లను లీడ్ బ్యాంక్ అధికారుల ప్రోత్సాహంతో కిస్తీల రూపంలో చెల్లిం చే విధంగా టాక్టర్లు కొన్నారు.కొన్ని నెలల వరకు కిస్తీలు చెల్లించినా.. ఆ తర్వాత ఎన్నికలు రావడం, బీఆర్ఎస్ ఓడిపోయి కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో అంతా తలకిందులైంది. ప్రత్యేక అధికారుల పాలన




కొనసాగుతుండటం, ప్రభుత్వాలు ప్రతి నెల విడుదల చేయాల్సిన నిధులు విడుదల చేయకపోవడంతో కిస్తీల చెల్లింపు నిలిచి పోయాయి. నిర్మల్ జిల్లాలో 92 పంచాయతీల్లో ట్రాక్టర్ల కిస్తీల బకాయిలు పేరుకుపో యాయి.మొత్తం రూ.65 లక్షలు చెల్లించాల్సి ఉన్నట్టు అధికారులు పేర్కొంటున్నారు. ఈ బకాయి ఏడాది క్రితమే చెల్లించా ల్సి ఉండగా నిధులు లేమితో చెల్లించకపోవడంతో వడ్డీ వేయడంతో మరింత భారం పడుతున్నది. మార్చి 31తో ఆర్థిక సంవత్సరం ముగుస్తున్న నేపథ్యంలో ఆలోపే బకాయిలు చెల్లించాలని బ్యాంకర్లు, షో రూ ం యజమానులు ఒత్తిడి తెస్తున్నారు. జిల్లాలో ట్రాక్టర్‌ల కిస్తీలు బకాయిలు ఉన్న మాట నిజమే. నిధుల కొరత కారణంగా చెల్లింపులో ఆలస్యమవుతున్నది. ఈ విషయం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. తక్కువ మొత్తంలో బకాయిలు ఉన్న పంచాయతీల కిస్తీలు చెల్లించేందుకు కలెక్టర్ ఆదేశాల మేరకు సర్దుబాటు చర్యలు తీసుకుంటున్నాం. ప్రభుత్వం నిధులు విడుదల చేసిన వెంటనే మిగిలిన బకాయిలు చెల్లిస్తాం. నిర్మల్ జిల్లాలో బ్యాంకు గ్యారంటీ కింద అధికారుల ఆదేశాల మేరకు వివిధ వివిధ బ్యాంకుల ద్వారా 396 పంచాయతీలకు టాక్టర్ రుణాలు ఇచ్చాం. ఇప్పటికి జిల్లాలో 92 టాక్టర్ల కిస్తీలు రూ.65 లక్షలు బకాయి ఉన్నాయి. గ్రామ పంచాయతీల్లో నిధులు లేక బకాయిలు చెల్లించడంలేదు. ఉన్నతాధికారుల నుంచి బాకాయిల చెల్లింపుల కోసం ఒత్తిడి తేవడంతో ఈ విషయం కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాం. బాకాయిలు చెల్లిస్తామని చెపుతున్నారుగానీ చెల్లించడంలేదు. కిస్తీలు కట్టకుంటే షో రూం యజమానులు ట్రాక్టర్లను తీసుకెళ్తామంటున్నారు.

## బస్సులో సీట్లకోసం మహిళల సిగపట్లు

**హైదరాబాద్ పెన్ పవర్:**ఖిల్లా ఘణపురం మండల కేంద్రంలోని బస్టాం డ్ వద్ద గురువారం సాయంత్రం వన పర్తికి వెళ్లే బస్సు ప్రయాణంలో మహిళలు గొడవ పడ్డారు. చీపుర్లు, కట్టెలతో కొట్టుకునే వరకు వచ్చింది. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో బస్సుల్లో మహిళల రద్దీ పెరిగింది. బస్సు ల్లో సీట్ల కోసం దొంతికుంట తండా మహిళలు తొందరపడి ఎక్కడానికి ప్రయత్నిస్తుండగా మండల కేంద్రానికి చెందిన ఓ మహిళ గంప ఎత్తుకొని దిగుతూ ఒకరినొకరు తోసుకోవడంతో గొడవ జరిగింది. మండల కేంద్రానికి చెందిన మహిళ గిరిజన మహిళపై కట్టెతో దాడి చేసింది. అక్కడే ఉన్న కొంత మంది మహిళలు చీపుర్లతో ఎదురుదాడికి దిగారు...సిగలు పట్టుకొని కొట్టుకున్నారు...దీంతో గొడవ మరింత పెద్దది కావడంతో అక్కడే ఉన్న ప్రయాణికులు అసహనం వ్యక్తం చేశారు. ఉచిత ప్రయాణ పథకంతో బస్సుల్లో మహిళల రద్దీ ఎక్కువయ్యిందని, అందుకు తగినట్లు బస్సుల సంఖ్యను పెంచలేదని, అందువల్లే తరచూ గొడవలు జరుగుతున్నాయని అభిప్రాయపడ్డారు. సీట్లు సరిపోకపోవడంతో మహిళలతో పాటు, పురుషులు కూడా ఇబ్బంది పడ్తున్నారని చర్చించుకున్నారు. మహిళలు గొడవకు సంబంధించిన వీడియోలు వాట్సాప్ గ్రూపులో వైరల్ కావడం మండలంలో చర్చనీయాంశంగా మారింది... చివరకు స్థానికులు వారిని శాంతింపచేశారు.

## యాదాద్రి లక్ష్మీ నరసింహస్వామి సన్నిధిలో కన్నులపండుగగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

**యాదాద్రి పెన్ పవర్:**శుక్రవారం ముక్కోటి ఏకాదశి కావడంతో వేకువజామునుంచే పెద్ద సంఖ్యలో భక్తులు యాదాద్రి కి చేరుకొని స్వామివారి ని ఉత్తర ద్వారం ప్రత్యేక క్యూ లైన్ మార్గమున దర్శించుకున్నారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని శ్రీ స్వామి వారు ఉదయం ఐదు గంటల 27 నిమిషాలకు వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య గరుడ వాహనంపై భక్తులకు ఉత్తర ద్వార దర్శనం ఇచ్చారు... ఉదయం నుండి భక్తులు ప్రత్యేక క్యూలైన్లద్వర ఉత్తర ద్వార నుండి శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు.... భక్తులు ఇలాంటి ఇబ్బందిలే తలెత్తకుండా ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాటు చేశారు...

స్వామి వారి ఉత్తర ద్వార దర్శనంలో ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ఆలయ చైర్మన్ నరసింహమూర్తి, పాలు ఈఓ భాస్కరరావు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు...

## వైకుంఠ ఏకాదశి ప్రత్యేక పూజల్లో ఎంపీ గడ్డం వంశీ కృష్ణ

**హైదరాబాద్ పెన్ పవర్:** వైకుంఠ ఏకాదశి సందర్భంగా పెద్దపల్లి పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ కృష్ణ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్న ఎంపీ ప్రజల శ్రేయస్సు, పాడి పంటల సమృద్ధి, సుఖ సంతోషాల కోసం ప్రార్థించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు ఎంపీ శాలువాతో సత్కరించి, స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం పెద్దపల్లి ప్రజల ఆధ్యాత్మిక జీవనంలో ముఖ్యమైనదిగా వెలుగొందుతున్నాదన్నారు. ఈ ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు తన ఎంపీ లాడ్స్ నిధులను వినియోగిస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



## జియాగూడ రంగనాథ ఆలయంలో భక్తుల ఇక్కట్లు

హైదరాబాద్ పెన్ పవర్: వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని జియాగూడలోని ప్రసిద్ధ రంగనాథ స్వామి దేవాలయంలో తెల్లవారుజామున రెండు గంటల నుండి భక్తులకు వెంకటేశ్వర స్వామి దర్శనం ఇచ్చారు. పోలీసులు, వాలంటీర్లపై సాధారణ భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జియాగూడ రంగనాథస్వామి కేవలం విఐపి లకే పరిమితం అయ్యారని పోలీసులకు, వాలంటీర్లకు తెలిసిన వారైనా పంపిస్తున్నారని చిన్నపిల్లలను పెట్టుకుని తెల్లవారుజామున రెండు గంటల నుండి సుమారు మూడు గంటల పాటు లైన్లో నిలపడ్డ స్వామి దర్శనం వారికి దక్కడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీస్ ఉన్నతాధికారులు పోలీసులపై దృష్టి పెట్టాలని కోరారు.

## ఈ నెల 14న ఢిల్లీకి సీఎం రేవంత్

హైదరాబాద్ పెన్ పవర్: ఈ నెల 14న ఢిల్లీకి సీఎం రేవంత్ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఈనెల 14న దేశ రాజధాని ఢిల్లీ వెళ్లనున్నారు. 15, 16వ తేదీల్లో రెండు రోజులపాటు సీఎం రేవంత్ ఢిల్లీలో పర్యటించనున్నారు. ఈనెల 15న ఢిల్లీలో ఏఐసీసీ కార్యాలయం ప్రారంభోత్సవానికి హాజరుకానున్నారు. అనంతరం ఈనెల 17న రేవంత్ రెడ్డి ఢిల్లీ నుంచి సింగపూర్ వెళ్లనున్నారు. ఈనెల 17, 18వ తేదీల్లో రెండు రోజులపాటు సింగపూర్‌లో పర్యటిస్తారు. 19న సింగపూర్ నుంచి దావోస్ పర్యటనకు వెళ్తారు.

## గొంగిడి సునీత ఓర్వడం లేదు

యాదాద్రి భువనగిరి: పెన్ పవర్: ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత కు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సవాల్ విసిరారు. తనపై ఆరోపణలు నిరూపిస్తే.. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా. నిరూపించకపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటావా..? గొంగిడి సునీత మతి స్థిమితం కోల్పోయారు. బీర్ల ఐలయ్య బదులు.. 'నీళ్ల ఐలయ్య' అని ఆలేరు ప్రజలు పేరు మార్చినారు. కొలనుపాక ల్యాండ్ ఇష్యూతో తనకు సంబంధం లేదు. నా బినామీలు ఎవరో నిరూపించాలి. 150 డాక్యుమెంట్లలో.. తన అనుచరుల పేర్లు ఒక్కటి ఉందని నిరూపిస్తే రాజీనామా చేస్తా. నిరూపించకపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటవా..? కేటీఆర్ తప్పు చేసిండు కాబట్టే ప్రశ్నించా. బీసీ ఎమ్మెల్యేను కాబట్టే ఆరోపణలు చేస్తున్నారు. ప్రజాధరణ చూసి గొంగిడి సునీత ఓర్వడం లేదు. దమ్మంటే పది రోజుల్లో నిరూపించాలి. వెంటనే సవాల్ స్వీకరించి బహిరంగ చర్చకు రావాలి. ఎర్రగడ్డకు వెళ్లి చూపించుకో.. రెఫర్ చేస్తానని అన్నారు

## గోషామహల్ లో మరోసారి కుంగిన చాక్నవాడి నాలా

హైదరాబాద్ పెన్ పవర్: దారుస్సలాం రోడ్డు నుండి చాక్నావాడికి వెళ్లే రోడ్డులో ప్లైవుడ్ దుకాణాల ముందు నాలా కుంగిపోయింది. గురువారం అర్ధరాత్రి 12గంటల ప్రాంతంలో సివరేజ్ పెద్ద నాలా కుంగిపోయింది. పు గతంలో కుంగిన నాలా పనులు కొనసాగుతుండగా మరోవైపు ప్రక్కనే ఉన్న మరో నాలా కుంగి నాలలో క్రషర్ లారీ పడిపోయింది. పెను ప్రమాదం తప్పింది. ప్రాణాలతో లారీ డ్రైవర్ బయటపడ్డాడు. ఇప్పటికి మూడోసారి కుంగిన ఘటన. నాలా మొత్తం పునరుద్ధరించాలని పదే,పదే ఎన్నిసార్లు ప్రభుత్వానికి మొరపెట్టుకున్న అధికారులు పట్టించుకోవడం లేదు. ఇలా నాలాలు కుంగడం వల్ల ప్రాణనష్టం జరిగితే ఎవరు బాధ్యులు అని ప్రశ్నించారు. తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న స్థానికులు..ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేసారు. నిత్యం నాలాలు కుంగడం వల్ల రకపోకలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని...తమ సమస్యాను పరిష్కరించకపోతే నాలా పై పెద్ద ఎత్తున్న ఆందోళన చేపడుతము అని హెచ్చరించారు.

# రాజన్న జిల్లాలో బాలిక కిడ్నాప్..

## ఏలాంటి ఆధారాలు లేకున్నా చాకచక్యంతో కేసును చేదించిన పోలీసులు



రాజన్న సిరిసిల్ల పెన్ పవర్: వేములవాడలో జరిగిన బాలిక కిడ్నాప్ కేసు సుఖాంతమైంది. బాలిక కిడ్నాప్ కేసు ఎలాంటి ఆధారాలు లేకపోయినా సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. శుక్రవారం సిరిసిల్లలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ వివరాల ను తెలిపారు. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం చింతపల్లి గ్రామానికి చెందిన సింగారపు మధు, లాస్య దంపతులకు ఇద్దరు కుమార్తెలున్నారు. లాస్యకు మతిస్థిమితం లేకపోవడంతో మధు కుటుంబానికి దూరంగా ఉంటూ వస్తున్నాడు. లాస్య తన కూతురు అద్విత తో కలిసి వేములవాడ రాజరాజేశ్వర స్వామి దర్శ నానికి వచ్చింది. దర్శనం కోసం వచ్చిన మహబూబా బాద్‌కు చెందిన ముగ్గురు మహిళలతో చనువు ఏర్పడింది.ఐదు రోజులుగా ఆలయ ఆవరణలో నిద్ర చేస్తూ మొక్కులు తీర్చుకున్నారు. ఈ క్రమంలో పాప తల్లి మతిస్థిమితం లేకపోవడం కారణంగా పాపను సరిగ్గా చూసుకోవడం లేదని గమనించిన ముగ్గురు మహిళలు లాస్యను నమ్మించి గత డిసెంబర్ 23వ తేదీన వారితో పాటు తీసుకువెళ్లారు.పాప అదృశ్యం కావడంతో తన మేనమామ పాలమూరు గంగస్వామి వేములవాడ టౌన్ లో గత ఏడాది 30వ తారీఖున పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.ఎలాంటి ఆధారాలు లేనప్పటికీ ఈ కేసును చాలెంజ్ గా తీసుకున్న పోలీసులు జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ ఆధ్వర్యంలో వేములవాడ సిఐ వీర ప్రసాద్,లు పోలీస్ సిబ్బందితో కలిసి, ఏడు స్పెషల్ టీం గా ఏర్పడి సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ. వేముల వాడ బస్టాండు రైల్వేస్టేషన్లో సిసి ఫుటేజ్ పరిశీలించి, మహబూబాబాద్ జిల్లాలోని ఓ గ్రామం లో పాప ఉన్నట్లు గుర్తించారు.ఆ గ్రామ ఉపసర్పంచ్ సహాయంతో నిందితులైన రామోజీ వెంకట నరసమ్మ, గంభీరపు అంజవ్వ, కూనపురి ఉప్పలమ్మ, నుండి పాపను కాపాడి ఆ ముగ్గురు మహిళను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.బాలిక కిడ్నాప్ కేసును చేదించిన పోలీసులను రాజన్న జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్, అభినందించారు ఈ సమావేశంలో ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, సిఐలు వీరప్రసాద్,సదన్ కుమార్, ఎస్సైలు సుధాకర్, రమేష్, పోలీస్ సిబ్బంది,ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## శంకర్ పల్లి వైల్డ్ వాటర్ స్విమ్మింగ్ పూల్ లో విద్యార్థి మృతి





రంగారెడ్డి పెన్ పవర్: శంకర్ పల్లి మండలం మాసానిగూడ రెవెన్యూ పరిధిలోని వైల్డ్ వాటర్ రిసార్ట్ స్విమ్మింగ్ పూల్ లో మదీనా మిషన్ హై స్కూల్ విద్యార్థి మృతి చెందాడు. వివరాలు.... హైదరాబాద్ పాతబస్తీలోని శాలిబండ సమీపం లోని మదీనా మిషన్ హై స్కూల్ సంబంధించిన 60మంది విద్యార్థులు మరియు టీచర్స్ కలిసి వైల్డ్ వాటర్ రిసార్ట్ కి ఎక్షకర్షన్ కొరకై విద్యార్థులు వచ్చారు. 6 తరగతి విద్యార్థి సరదాగా విద్యార్థులతో కలిసి స్విమ్మింగ్ చేస్తున్న సమయంలో ఈ సంఘటన జరిగింది. పిల్లలు ఆడుకుంటున్న సమయంలో ఈ స్కూల్ సంబంధించిన మరియు వైల్డ్ వాటర్ యాజమాన్యం సరైన భద్రత లేకపోవడం వలన ప్రమాదవశాత్తు జరిగింది అని సిఐ తెలిపారు. విద్యార్థిని శంకర్‌పల్లి ఆస్పత్రి తరలిస్తున్న సమయంలో మార్గమధ్యంలోని విద్యార్థి చనిపోయాడు డాక్టర్లు తెలియజేశారు.. శంకరపల్లి పోలీస్ స్టేషన్లో విద్యార్థి తండ్రి గులాం రసూల్ ఫిర్యాదు చేయగా జాగ్రత్త చర్యలు తీసుకొని స్కూల్ యాజమాన్యంపై మరియు వైల్డ్ వాటర్ యాజమాన్యంపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# 23 మంది సైబర్ నేరగాళ్లు అరెస్టు





హైదరాబాద్ పెన్ పవర్: హైదరాబాద్ సైబర్ క్రైమ్ కి చెందిన ఐదు ప్రత్యేక బృందాలు 23 మంది సైబర్ నేరగాళ్లను అరెస్ట్ చేసాయని సైబర్ క్రైం డిసిపి కవిత వెల్లడించారు. పలు నేరాల్లో కలిపి మొత్తం 5.29 కోట్ల రూపాయలు కాజేశారు. మొత్తం ఐదు రాష్ట్రాల్లో ఈ ప్రత్యేక ఆపరేషన్ నిర్వహించాం. అక్కడి స్థానిక పోలీసుల సాయంతో అధునాతన టెక్నాల జీని వాడి నిందితులను పట్టుకున్నాం. ట్రేడింగ్స్,జాబ్ సహ ఇతర నేరాల్లో నింది తులు దేశవ్యాప్తంగా నేరాలకు పాల్పడ్డారు. ఇటీవల సైబర్ నేరాల్లో పోగొట్టుకున్న సొమ్మును మూడు కేసుల్లోనే 39 లక్షలు రీఫండ్ చేసామని అన్నారు.ఆనుమా నాస్పద లావాదేవీల విషయంలో ఓ కేసులో 70 ఏళ్ల వృద్ధుడు ఇచ్చిన ఫిర్యాదులో ఓ మహిళను అరెస్ట్ చేశారు. ఆ మహిళ ఢిల్లీలో ఎన్జీవో ని రన్ చేస్తుంది. డబ్బులకు ఆశపడి ఆ ఎన్జీవో ఖాతాను సైబర్ నేరగాళ్లకు ఇచ్చింది. బాధితురాలి సొమ్ము ఆ ఖాతాలో క్రెడిట్ అయిందని తెలుసుకొని ప్రత్యేక బృందం ఆమెను అరెస్ట్ చేసింది. స్థానిక కోర్టు లో ప్రవేశ పెట్టినప్పుడు పదిమంది లాయర్లు ఆమె కోసం వాదించారని అన్నారు.